# ఆరోగ్యవంతమైన సమాజానికి వైద్య సేవలు

### ఉచిత వైద్య శిభిరం లో ఎమ్‌పిఎమ్ ట్రస్టు చైర్మన్ డాక్టర్ మూర్తి

ఆరోగ్యవంతమైన సమాజానికి ఎమ్‌పిఎమ్ ట్రస్టు కృషి చేస్తుందని రాష్ట్ర శాసన మండలి సభ్యుడు మరియు ట్రస్టు చైర్మన్ డాక్టర్ ఎమ్.వి.వి.ఎస్. మూర్తి పేర్కొన్నారు.ఎమ్.పి.ఎమ్. ట్రస్టు ఇటీవల ఎన్‌టిఆర్ సేవా సమితి ట్రస్టుతో కలసి నగరపాలక సంస్థ పరిదిలో ఉచిత వైద్య శిభిరాలను నిర్వహిస్తోందని వీటికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందన్నారు. ట్రస్ట్ ఆధ్వర్యంలో మంగళవారం తేది: 17-04-2018 న స్థానిక కంచరపాలెం సమీపంలోని 36వ వార్డు నేతాజి గ్రంధాలయంలో ఉచిత వైద్య శిబిరాన్ని డాక్టర్ ఎమ్‌వివిఎస్ మూర్తి ప్రారంభించారు. ఉచిత వైద్య శిబిరాల ద్వారా ప్రజలు తమ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకునే వీలు కలుగుతుందని, సకాలంలో వైద్యం పొందడానికి అవకాశం ఉంటుందన్నారు. అన్ని వర్గాల ప్రజలకు కార్పొరేట్ వైద్యాన్ని ఉచితంగా అందించడమే లక్ష్యంగా ఎమ్‌పిఎమ్ ట్రస్టు ఉచిత వైద్య శిబిరాల నిర్వహణపై దృష్టి నిలిపిందన్నారు. గీతం దంత వైద్య కళాశాల ఆసుపత్రి, జిమ్‌సర్ ఆసుపత్రి వైద్య నిపుణులు, పెద్ద ఎత్తున సిబ్బంది వైద్య శిబిరాలలో పాల్గొన్నారు.ఈ శిభిరంలో మూత్రపిండాల సమస్యలు, స్త్రీలసమస్యలు, క్షయ, మోకాళ్ళలో ఆరుగుదల, గుండె జబ్బులకు, పరీక్షలు జరిపారు.ఈ ఉచిత వైద్య శిభిరం ద్వారా స్థానికలలో ఆధికశాతం మంది కంటి సమస్యలు, వినికిడి సమస్యలతో బాధ పడుతున్నాట్లు వైద్యులు గుర్తించారు.

కాగా మంగళవారం 150 మందికి దంత పరీక్షలు, 200 మందికి కంటి వైద్య పరీక్షలు, 100 మంది స్త్రీ సంబంధిత పరీక్షలు, 200 మంది సాధారణ పరీక్షలు నిర్వహించినట్లు ట్రస్ట్ నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో తెలుగు దేశం నాయకులు ఎస్.ఉమామహేశ్వరవు, ట్రస్ట్ నిర్వాహకులు, ఆళ్ల శ్రీనివాసు,లేళ్ళ కోటేశ్వర రావు, దేవారెడ్డి , పాండు, పి.వి.రామారెడ్డి, శంకరావు, దొరబాబు, తదితరులు పాల్గొన్నారు.

**తేది: 17-4-2018,** **నిర్వాహకులు**

**విశాఖపట్నం.** **ఎన్‌టిఆర్ సేవా సమితి మరియు ఎమ్‌పిఎమ్ ట్రస్టు**